నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 28 అక్టోబర్ 2024 | పేజీలు 8

ప్రజా సమస్యల పరిష్కార వేదికను

# సద్వినియోగం చేసుకోండి

## నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. 28న సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

# త్వరలోనే నెల్లూరుకు విమానాశ్రయం

## మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

- రైస్‌మిల్స్‌ను ఇతర ప్రాంతాలకు మారుస్తాం
- మిల్లర్ల యజమానులు, అసోసియేషన్ నాయకులు సహకరించాలి
- టీడీపీకి వస్తున్న మంచిపేరును చూడలేకే వైసీపీ ధర్నా



వివరాలు 8లో

నేడు కృష్ణపట్నం పోర్టుకు

# ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టుకు సోమవారం ఉదయం 10 గంటలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఆదివారం తెలిపింది. అఖిలపక్ష పార్టీ నాయకులతో కలిసి వస్తున్న ఎమ్మెల్యే కంటైనర్ టెర్మినల్ విషయం పట్ల సమీక్ష చేస్తారని కార్యాలయం పేర్కొంది. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పోర్ట్ సీఈఓతో భేటి అవుతారని తెలియజేసింది.



## యుద్ధ ప్రాతిపదికన డైవర్షన్ కెనాల్ పనులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు ముంగిట దెబ్బతిన్న ఆఫ్రాన్ ప్రాంతంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పెన్నా డెల్టాకు నీటి విడుదలకు ప్రధాన భూమికగా ఉంటున్న డైవర్షన్ కెనాల్ వాల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జోరుగా కొనసాగుతున్నాయి. ఆత్మకూరు ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ప్రాజెక్టు అధికారులు పనుల నిర్వహణను వేగవంతం చేశారు. గతంలో ఉప్పెన లాంటి వరదలు ప్రాజెక్టుకు కొనసాగిన నేపథ్యంలో అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేలా నిర్మాణ పనులు చేపట్టారు. పెన్నా డెల్టాకు నీటి విడుదలను తాత్కాలికంగా డైవర్షన్ కెనాల్‌లో నిలుపుదల చేసి పనులు సాఫీగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మరో కొన్ని రోజుల్లో కీలకమైన కాలువ గోడ నిర్మాణం పూర్తి కానుంది.



అంగన్‌వాడీ భవన నిర్మాణాలు

# పూర్తయ్యేదెన్నడో !?

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

మండలంలోని నువ్వురుపాడు అరుంధతీయ కాలనీలో గత మూడేళ్లుగా ముళ్ళ చెట్ల మధ్య ఒక అర్ధాంతర నిర్మాణ భవనం కన్పిస్తుంటుంది. అది అంగన్‌వాడీ భవనమని, శ్లాబ్‌లెవల్ వరకు నిర్మించి వదిలేశారని కాలనీవాసులు తెలిపారు. నువ్వురుపాడు, మహిమలూరు, అప్పారావు పాళెం, నాగులపాడు, చెర్లోయడవల్లి, సాతానుపల్లి, శ్రీనివాసపురం, పమిడిపాడుల్లో కూడా అదే మాదిరిగా భవనాల నిర్మాణాలు నిలిచిపోయి ఉన్నాయని ఆయా గ్రామాల వారు చెబుతుండేవారు. అప్పట్లో ఒక్కో భవనానికి రూ.7 లక్షల వంతున మంజూరు కాగా, శ్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారని చెబు తుండేవారు. ఆత్మకూరులో పలు భవనాల పరిస్థితి చూస్తే అత్యంత విడ్డూరంగా, విచిత్రంగా ఉంటుంది. 9 ఏళ్లుగా ఆర్‌అండ్‌బి అతిథి గృహం భవనం, ఐదేళ్ళుగా ఆర్డీవో, తహసిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణాలు.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. సాతాను పల్లి వద్ద నిర్మించిన పాఠశాల భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయినా నిరుపయోగంగా ఉన్నాయి. మహిమలూరులో డ్వాక్రా భవనం 12 ఏళ్లుగా శ్లాబ్ లెవల్‌లో దర్శినమిస్తోంది.

-మిగతా 2లో

**ఆత్మకూరులో నిధుల కొరత అని, ఇతరత్రా కారణాలని అనేక భవనాలు నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం.. పూర్తయిన భవనాలు వివిధ కారణాలతో వినియోగంలో లేకుండా నిరుపయోగంగా దర్శనమిస్తుండడం.. అనాదిగా ఆనవాయితీగా ఉంది.**

# లీకేజీ శాపమై.. రహదారి ఛిద్రమై !



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల.. తెలుగుగంగ కెనాల్ నీటి లీకేజీతో రహదారి ఛిద్రమైంది. ప్రధాన రహదారి కావడంతో భారీ వాహనాల రాకపోకల నేపథ్యంలో లీకేజీ పుణ్యమా.. అని రహదారి గోతులతో అధ్వానంగా తయారైంది. కండలేరు రిజర్వాయర్‌కు సోమశిల ప్రాజెక్టు నుండి నీటి విడుదల ప్రారంభమైన నాటి నుండి పదుల క్యూసెక్కులలో నిత్యం నీరు రహదారిపైకి వచ్చి చేరుతోంది. ఇందులో భాగంగా ఓవైపు వృధాగా జలాలు, మరోవైపు కోతకు గురవుతూ ఉన్న రహదారితో వాహనదారులకు తీవ్ర ఇక్కట్లను కలిగిస్తోంది. నీటి పంపిణీ పెంచే కొద్దీ లీకేజీ పరిమాణం మరింత పెరగడంతో అధ్వాన పరిస్థితులకు దారి తీసింది. పరమానందయ్య ఆశ్రమం సమీపాన కాలువ నుండి లీకేజీ నీరు అధిక సంఖ్యలో జాలువారుతోంది. దీంతో ఆశ్రమం నుండి ప్రాజెక్టు వరకు రహదారిపై అడుగడుగున గోతులు దర్శనమిస్తున్నాయి. ఈ పరిస్థితి జలాశయాన్ని సందర్శించడానికి వస్తున్న పర్యాటకులకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. గతంలో నీటి లీకేజీని అరికట్టేందుకు ప్రత్యేక గ్రౌటింగ్ పనులు చేపట్టారు. అయితే ఆ ప్రాంతంలోనూ నీటి లీకేజీ సర్వసాధారణమే అనే చందంగా ఉంది. గతంలో దెబ్బతిన్న రహదారి ప్రాంతంలో లక్షల రూపాయలు వెచ్చించి ప్యాచింగ్ పనులు నిర్వహించారు. ప్రస్తుతం ఆ ప్రాంతం మళ్లీ పూర్వ పరిస్థితికి మారడం పట్ల అధికారుల్లోనూ అసంతృప్తి నెలకొంది.



# సముద్రతీర ప్రాంతం కోతకు గురికాకుండా చూస్తాం

**మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాను - ప్రజలను కాపు కాస్తానన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**



**బోగోలు, మేజర్‌న్యూస్ :** సముద్ర తీర ప్రాంతం కోతకు గురి కాకుండా చర్యలు చేపడతామని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు మండలం తాటిచెట్లపాలెంలో సముద్ర తీర ప్రాంతం కోతకు గురి అయిన ప్రాంతాన్ని కావలి ఆర్డీవో వంశీకృష్ణ, ఫిషరీస్ జెడి నాగేశ్వరావులతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానిక మత్స్యకార కాపులను, మత్స్యకారులను అడిగి విషయం తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పట్టి, పూల వర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రం కోతకు గురికాకుండా రెండు కోట్ల రూపాయలతో రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గ్రామం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చారని, మీ సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తానని తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉండి ప్రజలను కాపు కాస్తానని ఆయన తెలిపారు. గతంలో అభివృద్ధి ఏదైనా జరిగింది అంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ద్వారా స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. మత్స్యకారులకు పెద్ద బోట్లు ఇచ్చే ఏర్పాటు కూడా చేస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్ లు, విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ కావాలని నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ ఆప్కాఫ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, గ్రామ కాపులు, మత్స్యకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరకం చూపిస్తున్న వెంకటరెడ్డిపల్లి రోడ్డు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంకటరెడ్డిపల్లి వద్ద గతవారం కురసిన భారీ వర్షా కారణంగా కుల్లూరు పొలాల నుండి వచ్చే నీరు అలాగే వెంకటరెడ్డి పల్లి పొలాల పైన నుండి వచ్చే నీరు రోడ్డుపై చేరడంతో చిన్న చిన్న గుంటలుగా ఉన్న రోడ్డు మార్గం ఇప్పుడు పెద్ద పెద్ద లోయలుగా మారడంతో అటుగా వెళ్ళే వాహనదారులు నానా తిప్పలు పడుతున్నారు. ఇప్పటికే ఈ రోడ్డు మార్గంలో పలు ద్విచక్ర వాహనదారులు పడి గాయాలైన సంఘటనలు ఎన్నో.. కార్లు అక్కడ ఇరుకుంటున్నాయి. ఈ మధ్యకాలంలో బద్వేలుకు జామాయిల్ లోడ్‌తో భారీ వాహనం తిరగడంతో ఈ గుంతలు ఇంకా ఎక్కువయ్యాయి. ప్రతిరోజు గుంతల వద్ద ఏదో ఒక భారీ వాహనం ఇరుకుంటుంది. దీంతో ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఇప్పటికైనా మండల అధికారులు, నాయకులు స్పందించి గుంతలను పూడ్చాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

# వృద్ధులను ఒక ఆస్తిగా జాతీయ సంపదగా గుర్తించాలి

**పల్మనాలజిస్ట్ డాక్టర్ సి.ప్రేమ్‌దీప్**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ కవితల కుమారుడు మాస్టర్ తేజాన్ష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా సంతపేటలోని పాత మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ సి.ప్రేమ్‌దీప్ మాట్లాడుతూ.. వృద్ధులకు సహాయ, సహకారాలు ఆత్మీయత, ప్రేమ, మమత, మమకారం బాధ్యతతో అందించాలన్నారు. వృద్ధులను మనం ఎందుకు పనికిరాని వారుగా గుర్తించరాదని, వారిని ఒక ఆస్తిగా.. జాతీయ సంపదగా గుర్తించాలని ఆయన కోరారు. వారి సూచనలు, సలహాలు, అనుభవం నేటి తరానికి దేశానికి ఎంతో అవసరమన్నారు. గత తరానికి వారసులుగా, నేటి తరానికి మార్గదర్శకులుగా, రేపటి తరానికి స్ఫూర్తిగా వారిని ఆదరించాలన్నారు. వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబం రావడంతో కుటుంబాలలోని వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం బాధాకరమన్నారు. కుటుంబంలో వృద్ధులు లేకపోవడం వల్ల చిన్నారులకు నైతిక విలువలు కుటుంబ వ్యవస్థ గురించి చెప్పేవారు కరువయ్యారని అన్నారు. అందువల్లనే మనదేశంలో అమానుషాలు, అక్రమాలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులకు తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు మంచి చెడు బోధించేవారు. ప్రస్తుతం అది కనబడటం లేదన్నారు. చిన్నారులలో సమాజం పట్ల అవగాహన లేక పక్కదారి పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో జరిగే వివిధ కార్యాలు వృద్ధాశ్రమాలలో నిర్వహించుకుంటే ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించడం ఒక బాధ్యతగా స్వీకరించాలని ఆయన కోరారు. పెద్దవారిని గౌరవిస్తే మన ఇంట్లోని చిన్నవారు మనని గౌరవిస్తారు అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నారాయణ డెంటల్ కాలేజీ హెచ్ఓడి డాక్టర్ నటరాజన్ కన్నన్, పి.హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, నంద్యాల మాలిని, ఉప్పలపాటి రామదాసు, రిటైర్డ్ ఏఎస్ఐ మహబూబ్బాషా, షేక్ ఆయేషా, ఆశ్రమ నిర్వాహకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక న్యాయస్థానాన్ని అభినందించిన శేషం సుదర్శన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాల కన్నా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని మరోసారి కొనియాడుతూ.. కర్ణాటకలోని కొప్పాల్ జిల్లా సెషన్స్ కోర్ట్ న్యాయస్థానం 98 మందికి ప్రివెన్షన్ ఆఫ్ యాక్ట్ 1989 కింద జీవిత ఖైదీలుగా విధిస్తూ ఇచ్చిన సంచలన తీర్పును అభినందిస్తూ.. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం శేషం సుదర్శన్ మాట్లాడుతూ.. గౌరవ న్యాయస్థానాలకు అభినందనలు తెలుపుతూ, స్థానిక కొప్పాల్ జిల్లా పోలీసు యంత్రాంగం ఈ కేసులో తీసుకున్న పూర్తిస్థాయి ఇన్వెస్టిగేషన్ ఆధారంగానే ఇంత మందికి శిక్ష పడిందని, చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని, చట్టం ముందు అందరూ సమానమేనని స్థానిక పోలీసు పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో కూడా న్యాయమైన ప్రివెన్షన్ ఆఫ్ యాక్ట్ 1989కి సంబంధించిన కేసుల్లో ఇలాంటి తీర్పు ఇస్తేనే బడుగు బలహీన వర్గాలకు ఆదర్శమని, ఎక్కడా వివక్ష లేకుండా సామూహిక అత్యాచారాలు, గ్రామ బహిష్కరణ వంటి దుశ్చర్యలకు పాల్ప డే అవకాశం ఉండదని ఆయన తెలిపారు. అందరూ సమానంగా ఎలాం టి తారతమ్యాలు లేకుండా జీవించడమే భారత రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# అంగన్‌వడీ భవన నిర్మాణాలు పూర్తయ్యేదెన్నడో !?

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ విషయమై అధికారులతో 'మేజర్‌న్యూస్' మాట్లాడగా.. ప్రాజెక్ట్ పరిధిలో దాదాపు 20 భవనాలు ఇలాగే ఉన్నాయని, నిధులు కొరతతో పనులు నిలిపివేశామని తెలుపగా, తమవంతుగా ఏఈ ద్వారా ఏయే భవనానికి ఎంత నిధులు అవసరమో అంచనాలు వేయించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, ఇంకా నిధులు మంజూరు కాలేదని వారు పేర్కొన్నారు. మరి జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# సౌత్ మోపూర్ గ్రామంలో సామాజిక తనిఖీ




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మొపూరు పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాలు పనుల గురించి సామాజిక తనిఖీ బృందం గ్రామంలో పనులను పరిశీలించారు. పరిశీలించిన విషయాలను గ్రామ సభలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డీఆర్పీ ఓబులేష్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులకు సంబంధించి 64 పనులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖలో 20 వర్క్సను పరిశీలించారు. మొత్తం 84 పనులను పరిశీలించగా, ఆ వివరాలను గ్రామసభలో వెల్లడించారు. జాబ్ కార్డు ఉన్నవారందరికీ వంద రోజులు పని దినాలు కచ్చితంగా కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్తగా జాబ్‌కార్డు కావలసినవారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నెల్లూరు రూరల్ మండల పముజుల ప్రదీప్, గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య, గ్రామ టిడిపి నాయకులు రాపూరు శేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 31న దీపావళి పండుగ ను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వింజమూరు పట్టణంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ.. గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడనేందుకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని, అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉందనేందుకు గుర్తింపుగా ఇంటిబయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడమనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగలోని నిజమైన రహస్యం.. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని చెప్పారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక దుత్తలూరు కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, సుధాకర్, పించల్‌రత్నం, నాగమ్మ, వెంకటసుబ్బమ్మ, రమణయ్య, వెంకటేశ్వర్లు, మీనాక్షిలు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జాతీయ కమిటీ వారి జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ ఆదేశాలను అనుసరించి ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వేదాయపాలెంలో శ్రీ కృష్ణ మందిరంలో ఉదయం 9.00లకు నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఏబీఏపీ ఆంధ్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.మాల్యాద్రి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీహరిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట అధ్యక్షులు శంకరాచారి గురుస్వామి పలాంశాలు చర్చించడం జరిగింది. ఎరిమేలి (శ్రీ ధర్మశాస్త్ర క్షేత్రం) నుండి పంబకు వెళ్ళే దారిలో చాలకాయం, నీలక్కల్ (శివాటెంపుల్)కు 5కి.మి దూరంలో నారాయణ తోడు అనే ప్రాంతం వద్ద ఈ ఏబీఏపీ జాతీయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఉచిత అన్నదాన కేంద్రం పై చర్చ, ఏఎంసీ కరపత్రం ఆవిష్కరణ జరిగింది. నవంబరు 16 నుండి జనవరి 16, 2025 వరకు స్వాములకు నిత్యం భోజన, బస, ఉచిత పార్కింగ్ వసతి ఈ బృహత్కర కార్యక్రమానికి విరాళాలుగా ఏబీఏపీ అన్నదాన రసీదు పుస్తకాల పంపిణీ ఉంటుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ఎస్ఈసీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకరాచారి, కె.మాల్యాద్రి, రంగరాజు, శ్రీహరిరెడ్డి, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, జి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు-తాటిపర్తి రోడ్డుకి ఇరువైపులా..

# గ్రావెల్ తోలి రోలర్‌తో తొక్కించాలి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీ దేవరపాలెం గ్రామంలో సీపీఎం నెల్లూరు రూరల్ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభలో ఈ క్రింది తీర్మానాలను చేయడం జరిగినదని ఈ తీర్మానాల అమలు కోసం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. ప్రస్తుతం నెల్లూరు రూరల్ మండలంలో నెల్లూరు-తాటిపర్తి రోడ్డు పనులు జరుగుతున్నాయని, ములుమూడి నుంచి రామయ్య చెరువు వరకు డబల్ రోడ్డు, రామయ్యచెరువు దగ్గర్నుంచి కందమూరు వరకు సింగల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని, అయితే కందమూరు వరకు రోడ్డుకి ఇరువైపులా గ్రావెల్ తోలి తొక్కించకుండా ఇరువైపులా రోడ్డు పక్కన ఉన్న చౌడు మట్టినే చదరపెడుతున్నారు. దీనితో ఇరువైపులా కాలువలు ఉండడం చేత వర్షాకాలంలో వాహనాలు దిగబడిపోయి ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నది. కాబట్టి రోడ్డుకి ఇరువైపులా ఖచ్చితంగా గ్రావెల్ వేసి తొక్కించాలని, నెల్లూరు-తాటిపర్తి రోడ్డుకి కింద తూములు వున్న దగ్గర రోడ్డు కుంగిపోకుండా శాశ్వత ప్రాతిపదికన కల్వర్టులను నిర్మించాలని, నవంబరు డిసెంబరు నెలలలో వరదలు వచ్చే ప్రమాదం ఉన్నందున పొట్టేపాలెం, ములుమూడి వద్ద హై లెవెల్ వంతెనలను వెంటనే నిర్మించాలన్నారు. అలాగే దేవరపాలెంలోని నరసింహస్వామి కొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పంపుసెట్టకు ఇచ్చే కరెంటును 9 గంటల నుంచి 7గంటలకు కుదించినారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులకు 9 గంటల సేపు విద్యుత్ ఇవ్వాలని చేసిన తీర్మానాల అమలు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జానా లక్ష్మీ ప్రసాద్, శ్రీపతి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ధర్మ ప్రచార కార్యక్రమం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యాలీ వ్యవస్థాపకులు మహాకరణ యాగం నిర్వాహకులు దాట్లరాయి జగపతి రాజు ఆధ్వర్యంలో ఇంటింటా ధర్మ ప్రచార కార్యక్రమం జరిగింది. వింజమూరులోని ఎర్రబెల్లి పాలెం గ్రామం, బొమ్మరాజు చెరువు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి శాఖాహారం యొక్క గొప్పతనం గూర్చి మాంసాహారం అలా జరిగే నష్టాలు గురించి వివరించారు. అందరూ చాలా చక్కగా పాజిటివ్గా స్పందించారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా ఆలకించి శాఖాహారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి కరపత్రాలు పంచుతూ.. జెండాలతో ర్యాలీలు చేస్తూ అనేకమంది పిరమిడ్ మాస్టర్లు అందరికీ ఉత్సాహాన్ని ఇచ్చారు. మాంసం మానడమే అసలైన కరుణ అని ప్రతి ఒక్కరు కరుణామయిలుగా మైలుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది పిరమిడ్ మాస్టర్స్, సీనియర్లు పాల్గొన్నారు.



# బెల్ట్ షాప్ వద్దన్నందుకు దాడి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇళ్ళ మద్యలో బెల్ట్ షాప్ వద్దు అన్నందుకు దారికాచి అడ్డుకొని దాడి చేసిన సంఘటన ఆదివారం ఇనమడుగు సెంటర్‌లో జరిగింది. వేగూరు వసంతపురం గ్రామంలో శనివారం రాత్రి మద్యం బెల్ట్ షాప్ నిర్వాహుకులు నరసింహులు ఈశ్వర్ నారాయణలు వారిపట్ల దురుసుగా ప్రవర్తించినారు. దానిని మనసులో పెట్టుకొని మాపైనే పోలీసులకు చెబుతావా అని వసంతపురం గ్రామానికి చెందిన వెంకటరమణయ్యను ఇనమడుగు సెంటర్‌లో కరతో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపరిచారు. దీంతో చికిస్త కోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. పోలీసులకు తెలియడంతో ఇరుపక్షాలపైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నిరుపేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఏరియా వైద్యశాలలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న డాక్టర్ రోహిత్ కుమార్తె అనురాధ వాసుకి రెండవ జన్మదిన సందర్భంగా ఆదివారం కావలి బుడంగుంట కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ రోహిత్ దంపతులు మాట్లాడుతూ.. పిల్లలు పుట్టినరోజు జరుపుకోవడం కాకుండా ఇలాంటి పేదవారి మధ్య జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దంపతులు పాల్గొన్నారు.

## ఏబీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ నివాసి కాంగ్రెస్ పార్టీ పిచ్చ అభిమాని కుంతూరు శ్రీనివాసులు కేరళలో జరుగుతున్న ఎన్నికల్లో వాయినాడుకు సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ పోటీ చేయుచున్న సందర్భంగా ఆదివారం ఏబీఎం చర్చి ఆవరణంలో రెవరెండ్ డాక్టర్ జీడీడీ దివాకర్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం దివాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభిమానికు కుంతూరు శ్రీనివాసులు గతంలో వాయునాడు నుండి జోడోయాత్ర ప్రారంభించిన రాహుల్ గాంధీ ఈయన కూడా సైకిల్ యాత్ర ప్రారంభించడం గమనించదగ్గ విషయం. పార్టీ కోసం ఎన్నో సైకిల్ యాత్రలో చేశారని, ప్రియాంక గాంధీ గెలవాలని ఆకాంక్షతో కావలి పట్టణం నుండి వాయినాడుకు వెళుతున్న కుంతూరు శీనుకు మధ్యలో ఏ ఆటంకాలు లేకుండా దేవుడు అన్ని ఆటంకాలు తొలగించి ప్రయాణం సుఖవంతంగా జరగాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుమలశెట్టి వాసు వారి బృందం పాల్గొన్నారు.

## ముత్తుకూరు, కృష్ణపట్నం ఎస్ఐలకు సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు, కృష్ణపట్నం పోర్టు ఎస్ఐలు విశ్వనాథరెడ్డి, జేపీ శ్రీనివాసులు రెడ్డిలకు పంటపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం నిర్వాహకులు తిన్నెల పూడి సిద్దయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షులు వెంకట రమణయ్య నాయుడు ఆదివారం మర్యాదపూర్వకంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ముత్తుకూరు స్టేషన్ నందు నిర్వహించారు. ఇద్దరు ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలు కప్పి పూలమాలలువేసి సన్మానం చేసి అభిమానం చాటుకున్నారు. పలు అంశాలపై ఇరువురితో అధికార పార్టీ నాయకులు తిన్నెపూడి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వంశీ, టీడీపీ కార్యకర్తలు టీ.నాగరాజు, విజయ్, శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిసేద్యపు ఉత్పత్తులు శ్రేష్టమైన పౌష్టికాహారం


క్షేత్రపరిశీలన గావిస్తున్న సిబ్బంది


కషాయం తయారుచేయిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రకృతిసేద్యంతో లభించే ఉత్పత్తులు అత్యంత శ్రేష్టమైన ఆరోగ్యకరమైన పౌష్టికాహారంగా ఉంటుందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం కరటంపాడులో బి.సురేఖప్రసాద్‌లు ప్రకృతి సేద్యంతో సాగుచేస్తున్న కూరగాయల, ఆకు కూరల, గడ్డజాతి, పండ్ల తోటను వారు పరిశీలించారు. సిబ్బంది ప్రోత్సాహంతోనే సురేఖాప్రసాద్ ఈ విధంగా సాగుచేశారు. కాగా ఈపొలంలో సాగులోఉన్న పైరుకు చీడపీడల బెడద ఉందని గుర్తించారు. నివారణకోసం లింగాకర్షణ బుట్టలు, పశువులపేడ, మూత్రం, ఇంగువల ద్రావణాన్ని (జీవామృతం) పైరు ఎదుగుదలకు వారు అక్కడే స్వయంగా తయారు చేశారు. ఈ న్యూట్రీ గార్డెన్‌లో పండే కూరగాయలు, ఆకుకూరలు, గడ్డకూరలు, తీగజాతి కూరలు, పండ్లు అంగన్‌వాడీ చిన్నారులకు, గర్భవతులకు మంచి పౌష్టికాహారంగా ఉంటుందని, ప్రజలందరికీ ఆరోగ్యవంతమైనవిగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా ప్రకృతిసేద్యవిధానంతో పండిరచే పంటల ఉత్పత్తులు అత్యంత శ్రేయస్కరమని, దిగుబడులు కూడా అధికంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రైతులు ప్రకృతిసేద్యంను అలవాటు చేసుకోవాలని, తద్వారా ప్రయోజనం పొందాలని వారు కోరారు. ఈవిధానం లాభదాయకమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్యవిభాగం ఎంటీ ఎం.సుబ్బమ్మ, పీరాపీ నాగరాజు, ఐబిఐసిఆర్ పి.మాధురి, ఐసిఆర్‌పి పుట్టుబోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం నుండి దేగపూడి వరకు రోడ్డు అస్తవ్యవస్థగా వాహన దారులను భయభ్రాంతులకు గురి చేసినటువంటి రోడ్లకు పూర్వవైభవం కలిగింది. ప్రభుత్వం నుండి 29 కోట్లు నిధులు మంజూరవడంతో ఆదివారం నుండి పనులు ప్రారంభించబడ్డాయి. ఈ యొక్క కాంట్రాక్టు వీపీఆర్‌కు వచ్చిందని రోడ్డు యొక్క వెడల్పు 7మీటర్లతో వస్తుందని వీపీఆర్ మేనేజర్ వెంకట్ రాజు తెలిపారు.**

## మొక్కలు మొక్కలు అంటుంటారు..
## ఫోటోల ఫోజులకే పరిమితమంటారు..



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలతరబడి ఆత్మకూరు ప్రాంతంలో గమనిస్తుంటే మొక్కలు నాటడం ప్రచారార్భాటంగా, ప్రహసనంగా, మొక్కుబడిగా, ఫోటోలకు ఫోజులకేపరిమితంగా కన్పిస్తోంది. ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, నీరు–చెట్టు, పచ్చదనంపారిశుధ్యం, స్వచ్ఛతహీసేవ తదితర కార్యక్రమాలు ప్రకటించిన వెంటనే అధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఏదో ఒకచోట నాలుగు మొక్కలు నాటడం, ఫోటోలకు ఫోజులివ్వడం, ఆర్భాటపు ప్రసంగాలు చేయడం తదితర తంతుగా సాగుతోంది. ఇక అటవీ, సామాజిక అటవీశాఖల పరిస్థితి చూస్తుంటే అవసరమైనవారికి నాలుగు మొక్కలు ఇవ్వడం తప్ప శాఖాపరంగా మొక్కలు నాటుతున్న దాఖలాలే కానరావడం లేదు. మొక్కలు విరివిగా నాటిపెంచాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలు అధికంగా నాటితేనే పర్యావరణం పరిరక్షించ బడుతుందని, వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని, ఓజోన్‌పొర దెబ్బతినకుండా ఉంటుందని గంభీరో పన్యాసాలు ఇస్తుంటారు. నాలుగు మొక్కలు మొక్కుబడిగా నాటుతుంటారు. వాటి ఆలనాపాలనా కూడా చూసే పరిస్థితి కానరాదు. ఒక్కో కార్యక్రమం ప్రకటించిన సమయంలో వేలాది మొక్కలు నాటాలన్నది లక్ష్యంగా చెబుతుంటారు. కార్యాలయాలు, విద్యాసంస్థలు, రోడ్లు వెంబడి, అవకాశం ఉన్నయోట్లంతా విరివిగా మొక్కలు నాటాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకాయనాయకులు పిలుపునిస్తుంటారు. కానీ ఆ పిలుపునందుకొని ఎవరూ మొక్కలు నాటిని పరిస్థితే కానరావడం లేదు. చెట్లు పెంచేందుకు ప్రత్యేంగా అనాదిగా సామాజికఅటవీ విభాగం ఉంది. గతంలో వనసంరక్షణ సమితులు ఏర్పాటు చేసి అటవీప్రాంతాల్లో మొక్కలను నాటుతుండేవారు. క్రమీణా ఆ విఎస్‌ఎస్‌లు కూడా కనుమరుగయ్యాయి. అక్కడక్కడా చెట్లను నరికివేయడం మాత్రం కన్పిస్తుంటుంది. ఎంతకాలం నుండో పెరిగిన మొక్కలను సునాయాసంగా నరికివేస్తుంటారు. మొక్కలను నాటి ఆ నరికిన చెట్ల స్థాయికి తెచ్చే ప్రయత్నాలు మాత్రం కానరావడం లేదు. మొక్కలు నాటే కార్యక్రమం అంటే తూతూమంత్రంగా సాగుతుందేతప్ప చిత్తశుద్ధిగా చెబుతున్న లక్ష్యాల మేరకు మొక్కలు నాటేపరిస్థితి కానరావడం లేదు. మరి ఏదేని మార్పు లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరు మార్కెట్‌కమిటీకి గోడౌన్ల కొరత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి గోడన్లకొరత అనాదిగా తీవ్రంగా ఉండడంతో తగినంతగా ధాన్యం నిలువచేసే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ కమిటికి గోడౌన్లు కావాలని గత పాలకవర్గ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అప్పటి కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. రైతుబంధు పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పదేపదే చెబుతుండే పాలకులు అందుకు తగినట్లుగా గోడౌన్లు సమకూర్చలేదు. గోడౌన్ల కొరత, వివిద ఆంక్షలు తదితర కారణాలతో గత కొన్నేళ్ళుగా రైతుబంధుపథకం ద్వారా ఆశించినమేరకు రైతులు ధాన్యం నిలువచేయలేకపోయారు. నాలుగైదేళ్ళుగా పరిశీలిస్తుంటే ఈ మార్కెట్ కమిటీకి ప్రధానంగా గోడౌన్ల కోరతే రైతుబంధు పథకానికి బెడదగా ఉంది. రైతులు రైతుబంధు పథకం ద్వారా మార్కెట్ కమిటీలో ధాన్యాన్ని నిలువ చేస్తే ఆధాన్యం విలువలో 75శాతం నిధులు రుణాలుగా మంజూరు చేస్తారు. ఈకమిటీలో 2కోట్ల రూపాయలు నిధులు రైతుబంధు పథకానికి ఉన్నా గోడౌన్ల కొరత వలన 1కోటి రూపాయల ధాన్యం కూడా నిలువచేయలేకపోతున్నారు. ఆత్మకూరులో కమిటికి 3 గోడౌన్లు, అనంతసాగరంలో ఒక గోడౌన్ ఉన్నాయి. 2500 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ చేసే సామర్థ్యం ఉంది. అనంతసాగరంలో గోడౌన్ శిధిలమవ్వగా ఆత్మకూరులో ఒక గోడౌన్ దెబ్బతినగా మిగతా ఒక గోడౌన్‌ను రైతుభరోసాకేంద్రానికి ఇవ్వగా మిగతా ఒక్క గోడౌన్‌లోనే ధాన్యం నిల్వచేయాల్సి ఉండగా 1000 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే

## ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం

కాగా ఆమేరకే రైతుబంధుపథకం ద్వారా రైతులు ధాన్యం నిల్వచేసుకున్నారు. దాంతో ఇంకా గోడౌన్లు కావాలని ఐదేళ్ళ క్రితం అప్పటి కమిటీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గతంలో ఈనియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్‌గా ఉన్న గూటూరు మురళీకన్నబాబు కూడా ఆత్మకూరు మార్కెట్ కమిటీకి గోడౌన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2000 మెట్రిక్ టన్నుల నిల్వసామర్థ్యం కలిగిన గోడౌన్ మంజూరుకు ప్రతిపాదించారు. కానీ గోడౌన్ల నిర్మాణాలకు నిధులు మంజూరుకాలేదు. సీజన్‌లో రైతులు పండిరచిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేకుంటే రైతులు ధాన్యంను మార్కెట్ కమిటీ గోడౌన్‌లలో నిల్వచేసుకోవడం, రైతుబంధు పథకం ద్వారా 75శాతం నిధులు రుణాలుగా వడ్డీలేనితరహాలో పొందడం జరుగుతుంటుంది. నిల్వ చేసే ధాన్యానికి భీమా సౌకర్యం కూడా ఉంటుంది. కానీ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గోదాముల కొరత వలన 2010 సంవత్సరంలో 110మంది రైతులు 1.10కోట్ల రూపాయల విలువగల ధాన్యం మాత్రమే నిల్వ చేశారు. 2011లో 34మంది రైతులు రైతులు ధాన్యం నిలువచేయగా ఫీజింగ్ అంటూ రెండు నెలలనంతరం 29మందికి 16.44లక్షలు మాత్రమే చెల్లించారు. 2012లో 5మంది రైతులుమాత్రమే ధాన్యం నిలువచేశారు. అయితే 10మంది రైతులుంటేనే వారికి రుణసౌకర్యం అన్న ఆంక్షలతో వారికి రుణం లభించలేదు. గత



ఏడాది సీజన్‌లో రైతుబంధు పథకానికి 2కోట్ల రూపాయలు నిధులున్నా గోడౌన్ల కొరత కారణంగా 1కోటి రూపాయల విలువిగల ధాన్యం మాత్రమే నిల్వచేసుకున్నారు. గోడౌన్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అప్పటి పాలకులు రాష్ట్ర మంత్రులకు, జాతీయస్థాయిలో ప్రముఖుడుగా ఉన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ద్వారా శిపార్సులు కూడా చేయించారు. అయినా ఫలితం లేకపోయింది. రెండేళ్ళ క్రితం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వైసిపికి చెందిన అల్లారెడ్డి అనసూయమ్మ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో ఈ నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, జౌళి, నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రిగా కీలకంగా ఉన్నారు. ఇప్పటికైనా అనసూయమ్మ ఆధ్వర్యంలో మంత్రి గౌతంరెడ్డి ఆత్మకూరు కమిటీకి గోడౌన్లు మంజూరు చేయించాలని భావిస్తుండగా రెండున్నర సంవత్సరాల క్రితం మేకపాటి గౌతంరెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. అనసూయమ్మ పదవీకాలం కూడా ముగిసింది. నూతనంగా ఎవరు చైర్‌పర్సన్‌గా వస్తారో, వారు ఏమాత్రం గోడౌన్ల మంజూరుకు యత్నిస్తారో అని చూస్తుండగా ఎవరినీ నియమించలేదు.. కాగా గ్రామాల్లో ఆర్‌బికెలు ప్రారంభించినందున అక్కడే గోడౌన్లు నిర్మిస్తారని, ఇక ఆత్మకూరులో అదనపు గోడౌన్లకు నిధులు మంజూరు చేసే పరిస్థితి లేదని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆత్మకూరు పట్టణం పెద్దదికావడం, ఇక్కడ అధికంగా ధాన్యం పండిస్తుండడం, పరిసర గ్రామాలు అధికంగా ఉన్నందున గోడౌన్ల ఆవశ్యకత మాత్రం అధికంగానే ఉంటుంది.

# ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌కు సన్మానం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్‌లో గల జనహిత వాత్సల్య ఆశ్రమం నందు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా విశేష సేవలందించి ప్రజలు ఉద్యోగులుకు మంచిగా ఆరోగ్య సేవలు అందేటట్లు అను నిత్యం సేవలందించి బదిలీపై వెళ్లిన డాక్టర్ చంద్రశేఖర్‌ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు ఘనంగా సత్కరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ సేవలు అభినందనీయమని, వారి గురించి ఎంత చెప్పినా తక్కువే అని, చాలా గొప్ప అధికారి బదిలీ పై వెళ్లడం చాలా భాదగా వుంది అని, ఉద్యోగులకు సంబంధించి ఈహెచ్‌ఎస్ సేవలు గాని, పేదలకు అందించే ఆరోగ్యశ్రీ సేవలు గురించి గానీ అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించే అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అని, ఇలాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారని ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది ప్రాణాలు కాపాడటం జరిగిందని కొనియాడారు. జనహిత వాత్సల్య ఆశ్రమం నందు పిల్లలు అందరూ మంచి ప్రయోజకులు కావాలని డాక్టర్ చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

# ఏఆర్ కిడ్నీ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యశిబిరం




**నెల్లూరు/నవాబుపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పూలే బొమ్మ దగ్గర ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద, 3వ వార్షికోత్సవం సందర్భంగా 50 ఏళ్లు పై బడిన వాళ్లకి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నామంటూ డాక్టర్ ఏ.నిశ్చల్ ప్రసాద్‌రెడ్డి కన్స ల్టెంట్ నిమ్స్, హైదరాబాద్, కన్సల్టెంట్ యూరాల జిస్ట్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, లాప్రోస్కోపిక్, ట్రాన్స్ ప్లాంట్ సర్జన్.. ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిశ్చల్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏఆర్ కిడ్నీ హాస్పి టల్స్‌లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తు న్నామని తెలిపారు. లేజర్ చికిత్సతో కిడ్నీలో రాళ్ళను తొలిగించుట ఆర్ఐఆర్ఎస్, లాప్రో స్కోపిక్ విదానంతో కిడ్నీలో కణితలు క్యాన్సర్ గడ్డలు తొలిగించుట.. ప్రోస్టేట్ గ్రంధి సమస్య ఉన్న వారికి కోత లేకుండా టీయుఆర్‌పీ స్త్రీలలో దగ్గిన, తుమ్మిన, మూత్రం లీక్ అవ్వకుండా ఉండుటకు ప్రత్యేక చికిత్స టీఓటీ, టివిటి సంతానం లేని మగవారికి, అంగస్తంబన సమస్య ఉన్న వారికి ప్రత్యేక చికిత్స, కిడ్నీ పని చేయని వారికి ఏవి ఫీస్టుల సర్జరీలు, మూత్రం సన్నగా వచ్చేవారికి రికన్స్ట్రక్షన్ పద్దతిలో ప్రత్యేక చికిత్స, నిద్రలో మూత్రం పోవు పిల్లలకు ప్రత్యేక చికిత్స, డే-కేర్ సదుపాయం కలదని తెలిపారు. నెల్లూరు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా..**

# వ్యాసరచన పోటీల నిర్వహణ




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు స్పెషల్ బ్రాంచ్ టు సిఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పోలీసు ఉద్యోగులకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్ళు" అనే అంశంపై వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు హరిబాబు, రాజారావు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ : లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఎం.శోభ



**కావలి, మేజర్‌న్యూస్ :** హైకోర్టు ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి పరిధిలో ఉన్న బోగోలు మండలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎస్సీ గురుకుల బాలికల హాస్టల్, కావలిలో ఉన్న ఎస్టీ హాస్టల్‌ను ఆదివారం లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఎం.శోభ తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ నందు బాలికలకు అందిస్తున్న ఆహార పదార్థాలను, శానిటేషన్, మంచినీరు సరఫరా, మెడికల్ వసతి, విద్యా బోధన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు నాణ్యమైన ఆహారాన్ని నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు కోరారు. నేటి బాలరే రేపటి పౌరులు అని వారికి సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబెర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, ప్రిన్సిపల్ పద్మావతి, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో కాలువలకు పూడిక తీత



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని దాదాపు 700ఎకరాలకి నీటిపారుదల ఉన్న కాలువలలో ఆదివారం పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ.. గత ప్రభుత్వం పూడికతీత పనులను విస్మరించిందని తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పారుదల కాలంలో పూడికతీత పనులు చేపట్టని కారణంగా గుర్రపు డెక్క, చెత్తాచెదారంతో నిండిపోయాయని, వాటిని ఎమ్మెల్యే సహకారంతో పూడిక తీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కరకటి మల్లికార్జున, మందపాటి రమణారెడ్డి, ఇరువురు యోగానంద రెడ్డి, మయూరి సిద్ధార్థ, బండి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

**ఏపీ రాష్ట్ర కాపునాడు సేవా సమితి..**

## జలదంకి అధ్యక్షుడిగా పత్తి సుబ్బారావు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి సంస్థలో జలదంకి అధ్యక్షులుగా జాతీయ అధ్య క్షులు మల్లెల శివ నాగేశ్వరరావు నియ మించి వారికి నియామకపత్రం అందజే శారు. దీంతో జలదంకిలోని వివిధ గ్రామాల కాపులు పత్తి సుబ్బారావును అభినందించారు. ఈ సందర్భంగా పత్తి సుబ్బారావు మాట్లాడుతూ.. జలదంకి అధ్యక్షులుగా ఎన్నికి చేసిన జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వర రావు, జాతీయ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసరావుకి ధన్యవాదాలు తెలిపారు. పదవి పొందడమే కాదు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. కాపు బలిజ ఉప కులాల యూత్‌కి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎంపీ వేమిరెడ్డికి శుభాకాంక్షలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ ఎమ్మెల్యే ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యునిగా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం వారి గృహానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఒంటేరు మాట్లాడుతూ.. ఇప్పటికే పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా ఉన్న వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని సామర్థ్యం, సేవా, మంచితనం గుర్తించి ప్రస్తుతం విదేశీల వ్యవహారాల కమిటీ సభ్యునిగా కేంద్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని, ఇంకా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు.

## అంకమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం చలంచర్ల పంచాయతీ పెద్దారం గ్రామంలోని ఉన్న అంకమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమానికి గ్రామస్తులు ఆహ్వానాని పలికారు. ఆహ్వానం మేరకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం హాజరయ్యారు. గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అంకమ్మ తల్లి తీర్థప్రసాదారాల్లో ప్రసాదాలను స్వీకరించారు. ఆ గ్రామంలో ఉన్న ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సుందరకాండ జనప్రయోజనకరం

మంచిమాటలో 'అచ్చోలు'






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రామాయణంలోని సుందరకాండ పర్వం జనప్రయోజనకరమని ఆత్మకూరు తెలుగు భారతిసేవా సమితి ప్రతినిధి అచ్చోలు నారశింహారెడ్డి పేర్కొన్నారు. తెలుగు భారతి సమితి ఆదివారం ఒక్కో ప్రత్యేకాంశంతో 'మంచిమాట' కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ఈ ఆదివారం ఆత్మకూరులోని శాఖాగ్రంధాలయ ప్రాంగణంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మంచిమాట కార్యక్రమంలో సుందరకాండ అంశంపై వక్తగా నారశింహారెడ్డి పాల్గొని వివరించారు. సుందరకాండలో ఏభాగం చదివితే ఏసమస్య తీరుతుందనే విషయాన్ని వివరించారు. సుందరకాండలో ప్రతిపదం, ప్రతి శ్లోకం మంత్రబద్ధమై ఉంటుందని, చందస్సులో కూర్చబడిందని, భక్తితో చదివినా, విన్నా, నిత్యం పారాయణం చేసినా, ప్రవచించినా బాధలు, కష్టాలు తొలగిపోతాయని, రోగాలు నయమవుతాయని, భయాలు పోతాయని, మనశ్శాంతి కలుగుతుందని, మృత్యుభయం పోతుందని ఆయన వివరించారు. లంకావిజయం చదివితే భూతప్రేతాదుల భయంతో ఉన్నవాళ్ళను హనుమంతుడు రక్షిస్తాడని, హనుమనిర్వేదం చదివితే బుద్ధిమాంధ్యం సమస్యలు తొలిగిపోతాయని, సీతాన్వేషణ ఘట్టం చదివితే ఇతరులవలన కలిగే దోషాలు తొలగిపోతాయని, లంకలో సీతమ్మను హనుమ చూసిన ఘట్టం చదివితే ఐశ్వర్యం సిద్దిస్తుందని, త్రిజటాస్వప్న వృత్తాంతం చదివితే చెడుకలల వలన కలిగే దోషాలు పోతాయని, సీతారావణసంవాదం, సీతాహనుమసంవాదం, అంగులీయకప్రధానం, కాకానుగ్రహం, చూడామణిప్రదానం, లంకాదహన ఘట్టం, మధువనధ్వంసం, తదితరాల పారాయణం వలన ఏఏ ప్రయోజనాలు కలుగుతాయో నారశింహారెడ్డి వివరించారు. 68రోజులపాటు పారాయణం చేస్తే కొడుకులు లేరని బాధపడేవారికి కొడుకులు జన్మిస్తారని, నిత్యపారాయణం చేస్తే రకరకాల ప్రయోజనాలు కలుగుతాయని నారశింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెదవెంకటరెడ్డి, విశిష్టఅతిధి నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, సమితి గౌరవాధ్యక్షుడు అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, సహాధ్యక్షులు కొల్లా వెంకటేశ్వర్లు, గౌరవసలహాదారులు ఎస్.వి.రమణయ్య, ఎస్.యానాదిరెడ్డి, కె.వి.శేషారెడ్డి, వెలిశెట్టి నారాయణరావు, సహప్రధాన కార్యదర్శి జి.రామిరెడ్డి, ప్రచారకార్యదర్శి కలిశెట్టి రవీంద్రకుమార్, ఉపాధ్యక్షులు టి.సి.వి.సుబ్బయ్య, నరశింహారెడ్డి, ఒంకారం శ్రీనివాసరాజు, రాఘవేంద్రరావు, పెంచలరెడ్డి, శివరామిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సురేష్, వెంకయ్య, అపర్ణాచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్యాన్ని ప్రోత్సహిస్తే అభివృద్ధి సాధ్యం

- ప్రతిభవిద్యార్థులను ప్రోత్సహిస్తే ప్రయోజనకరం
- నవంబర్ 3న ప్రోత్సాహకాల కార్యక్రమానికి తరలిరావాలి : డాక్టర్ పోకల రవి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్య, వైద్యాన్ని ప్రోత్సహిస్తే తద్వారా విద్యార్థులు మంచి అభివృద్ధి సాధ్యమవుతుందని, ఉన్నతమైన, నైపుణ్య విద్యను పొందిన వారు ఉజ్వల భవిష్యత్తు పొందగలరని నెల్లూరు డెల్టాహాస్పిటల్ (రవిచెస్ట్ హాస్పటల్) నిర్వాహకులు, ప్రముఖ చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ పోకల రవి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులో నిర్వహించిన బలిజ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిద అనుబంధసంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో డాక్టర్ రవి అతిధిగా పాల్గొన్నారు. బలిజ ఉపాధ్యాయ సంక్షేమసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, ఆధ్వర్యంలో, జిల్లా బలిజ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు బీఎస్ అనిల్‌కుమార్ అధ్యక్షతన జరగిన సమావేశంలో డాక్టర్ రవి మాట్లాడుతూ.. ఉన్నత విద్యాతో సమాజంలో గుర్తింపు, రాణింపు, సేవాఅవకాశం, ఆర్థికపరిపుష్టి తదితరాలన్ని లభిస్తాయని, అందుకే ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తే ఇతర విద్యార్థుల్లో కూడా పోటీతత్వం ఏర్పడి వారు కూడా ప్రోత్సాహక బహుమతులు అందుకోవాలన్న స్ఫూర్తి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రతిభచూపిన బలిజ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పారితో షికాలను అందజేయనున్నామని, నవంబర్ 3వతేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు, బలిజకుల ఆణిముత్యం, విద్యార్థులకు స్పూర్తిప్రదాత డాక్టర్ పొంగూరు నారాయణ-రమాదేవి దంపతుల చేతులమీదుగా పంపిణీ జరుగుతుందని డాక్టర్ రవి పేర్కొంటూ అందుకు సంబంధించిన కరపత్రాలను అందరికి పంపిణీ చేశారు. ఆదివారం బుచ్చిరెడ్డిపాళెం, ఆత్మకూరు, వింజమూరు, కలిగిరి, జలదంకి, కావలిలలో ఈ ఆత్మీయసమావేశాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయుల సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు మాట్లాడుతూ.. నవంబర్ 3వతేదీన నెల్లూరులోని ఇరుకళలపరమేశ్వరని అమ్మవారి ఆలయం సమీపంలోని బలిజ భవన్ (కాపుభవన్) వద్ద పెద్దఎత్తున ఈకార్యక్రమం నిర్వహించనున్నామని, ప్రముఖ చెస్ట్‌స్పెషలిస్ట్ డాక్టర్ పోకల రవి ఔదార్యంతో ఈ కార్యక్రమానికి అన్నివిదాల సంపూర్ణ సహకారమందిస్తున్నారని సుబ్బారావు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో టెన్త్, ఇంటర్‌లలో ఉత్తీర్ణులై తల్లికానీ, తండ్రికానీ లేకుంటే 10వేల రూపాయల వంతున అందజేస్తామన్నారు. టెన్త్‌లో 550, ఇంటర్మీడియట్‌లో 950మార్కులు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన బలిజ విద్యార్థులకు 5వేల రూపాయలవంతున అందజేస్తామన్నారు. ప్రవేటు విద్యా సంస్థల్లో చదివిని వారికి 2500రూపాయలందజేస్తామని సుబ్బారావు తెలిపారు. ఎంబిబిఎస్, ఐఐటి, ఐఐఐటి, ఎన్‌ఐటి సీట్లు సాధించిన బలిజ విద్యార్థులను సన్మానిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ చూపిన, తల్లికానీ, తండ్రికానీ విద్యార్థులు ఫోన్‌ద్వారా నమోదు చేసుకోవాలని సుబ్బారావు వెల్లడించారు. బీస్ అధ్యక్షుడు పి.అనిల్‌కుమార్ (9491923117), ఏపీ కత్వా రాష్ట్రఉపాధ్యక్షుడనైన కమతం సుబ్బారావు (9440510891), నెల్లూరులోని డెల్లాహాస్పిటల్ (రవిచెస్ట్‌హాస్పిటల్) 9704645469 నెంబర్ల ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పెద్దఎత్తున నిర్వహించబడనున్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని బలిజ సంఘీయులందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ రవి, కమతం సుబ్బారావు, అనిల్ తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో కాపుఉపాధ్యాయ సంక్షేమసంఘ ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొలగాని పెంచలయ్య, కొండమూరు శ్రీనివాసులు, బలిజ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మునిశేఖర్, పామూరు మధు, కొలగాని వెంకటేష్, నలిశెట్టి జగదీశ్వరరావు, నలిశెట్టి శ్రీనివాసులు, పార్లపల్లి సుధాకర్‌రావు, కె.శ్రీనివాసులు, పి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలం కొత్తపల్లిలో ఇంటర్ చదివే విద్యార్థిని ఒక వివాహితుడైన, పిల్లలు కలిగిన వ్యక్తి ప్రేమపేరిట మోసం చేశారంటూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆదివారం ఎమ్మార్పీఎస్ సీమాంధ్ర అధ్యక్షుడు పందిరి సుబ్బయ్య తదితరులు పరామర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు. కులవివక్ష వ్యతిరేకపోరాట సమితి జిల్లా నాయకుడు ఆత్మకూరు నాగయ్య, జర్నలిస్ట్ దీపోగుబాబు, మానవ హక్కుల సంఘ జిల్లా ప్రతినిధి మాదాల కోటేశ్వరి, పేర్నపార్టీ విజయ్ తదితరులు పరామర్శించారు. బాధితురాలికి అండగా ఉంటామని, ఆమెకు న్యాయం జరుగకుంటే తీవ్ర ఉద్యమం సాగిస్తామని సుబ్బయ్య పేర్కొన్నారు. వివాహమై ఇద్దరు పిల్లులున్న వ్యక్తి విద్యార్తినిని ప్రేమ పేరిట వంచించి దాంతోపాటు అ అమ్మాయికి సంబంధించిన వీడియోలను, ఫోటోలను కాలేజికి పంపడం, ఆ కాలేజివారు గోప్యంగా ఉంచకుండా విద్యార్థుల ఎదుట ఆ అమ్మాయి పరువు తీశారని, ఇది తీవ్రపరిణామమని వారు పేర్కొన్నారు. ఈవిషయమై రాష్ట్ర హోంమంత్రి, జిల్లా ఎస్పిలకు కూడా వివరిస్తామని ఆయన పేర్కొన్నారు. పోలీసులు సమగ్రంగా విచారించి అమ్మాయిని మోసం చేసిన వ్యక్తి, ఇందుకు బాధ్యులైన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## 30న షిరిడిసాయి మందిరంలో వార్షికోత్సం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మెయిన్‌రోడ్డులో శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా భజన మందిరంలో ఈనెల 30వ తేదీ 21వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తామని భక్తబృందం ప్రతినిధులు తెలిపారు. 30వ తేదీ ఉదయం 6గంటలకు హారతి, 7గంటలకు సాయిసత్‌చరిత్ర పారాయణం, 9.30గంటలకు శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక సాయిసత్యవ్రతం, 12గంటలకు హారతి, తీర్థప్రసాద వినియోగం, భోజనాల వినియోగం, సాయంత్రం 4గంటలకు బాబాకు సమర్పించి ఉన్న పల్లకిలో బాబా నగరోత్సవం, 6గంటలకు హారతి, విష్ణుసహస్రనామపారాయణం, 7గంటలకు ఆర్.బుజ్జిరెడ్డి ఆధ్వర్యంలో భజనలు, రాత్రి 9గంటలకు శేజ్‌హారతి, ప్రసాదవితరణ కార్యక్రమాలుంటాయని, భక్తులు విరివిగా హాజరై స్వామి వారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## కరాటే పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కరాటే పోటీలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ 5వ జూ జిట్సు చాంపియన్ షిప్ పోటీలు కావలి పట్టణంలోని కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పుస్తకాలకే పరిమితం కాకుండా పిల్లల్ని ప్రోత్సహిస్తూ వాళ్ళను చైతన్య పరుస్తున్న, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కొన్ని కొన్ని పోటీల వలన మానసిక పరివర్తన, శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. తనను తాను ఆత్మ రక్షణ కొరకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అని అన్నారు. ఎలాంటి ఆయుధం లేకుండా మనసును ఏకాగ్రతతో ఉంచి చేతినే ఆయుధంగా వాడటం ఈ కరాటే లక్షణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తటవర్తి రమేష్, తిరువీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండులో సమస్యలమయం

## ఆటోల బెడద

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో అధునాతన బస్టాండు నిర్మించినా సమస్యలు తాండవిస్తున్నాయంటూ ప్రయాణీకులు, డ్రైవర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబడ్డున గతంలో ఉన్న ముస్సిపల్ బస్టాండును అధికారులు పగులగొట్టి రెండేళ్ళు దుకాణాల పంచన ప్రయాణీకులు పడిగాపులుండే పరిస్థితి కల్పించారు. గత ఏడాది స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ ఎంజిఆర్‌ట్రస్ట్ ద్వారా స్వంత నిధులు 4.5కోట్ల రూపాయలతో అధునాతన బస్టాండు నిర్మించారు. అది చూసేందుకు అధునాతనమే కానీ సౌకర్యవంతం కాదని సర్వత్రా అభిప్రాయపడుతుంటారు. ఆ బస్టాండులో కేవలం 32కుర్చాలు వేయడంతో అధికంగా ప్రయాణీకులు నిలబడి, ఫ్లాట్‌ఫారాలపై కూర్చొని బస్సులకోసం వేచిఉంటారు. బస్టాండులో మంచి నీటి వసతి కల్పించలేదు. అదిగమనించిన నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, తన స్వంత నిధులతో మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.


బస్సులు నిలిచేందుకు వీలులేనంతగా ఆటోలు నిలిపిన దృశ్యం

అధికంగా దుకాణాలు నిర్మించగా టిఫెన్, భోజనం లభించే సౌకర్యం కల్పించలేదు. ప్రయాణీకులు బస్టాండుకు దూరంగా వెళ్ళి టిఫిన్, భోజనం చేసి వద్దామంటే ఈలోగా బస్సులు వెళ్ళిపోతాయనే బెంగ వెంటాడుతుంది. ఇదిలా ఉండగా బస్సులు ఒకవైపే నిలిచేలా తక్కు ఫ్లాట్‌ఫారాలు నిర్మించగా క్కడ జాగా తక్కువగా ఉండగా ఓఅంచున ఆటోలు అధికంగా నిలబడి ఉండడంతో బస్సులు వెనక్కివచ్చి తిప్పుకోవడం ఇబ్బందికరంగా ఉంటోంది. ఆటోలకు ప్రత్యేక స్థలం కేటాయించలేదు. వాటిని నియంత్రించడంలో తరచూ ఆర్టీసీ ప్రతినిధులకు, ఆటోవాలాలకు వాగ్వివాదాలు జరుగుతుంటాయి. ప్రతినిత్యం ఈ విధమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరి వాటిని గురించి ముస్సిపల్ అధికారులు స్పందిస్తారా, ఆర్టీసీవారు స్పందిస్తారా, పోలీసులు స్పందిస్తారా లేక ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజలే స్పందించాలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం మల్లాయపాలెం లోని గంగాభవాని దేవస్థానంలో నిర్వహించిన నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, చేజర్ల, మనుబోలు, కొడవలూరు, బుచ్చి, కోవూరులలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811, 9966 49 71 49


## నేటి నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ రహిత కోవూరు లక్ష్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను సోమవారం నుంచి విడవలూరులో నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు ఆదివారం తెలిపారు. విడవలూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పింక్ బస్సు ఏర్పాటుచేసి 35 సంవత్సరాల నిండిన మహిళలకు ఉచితంగా ఈ పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ఐదు రోజులపాటు ఉండే ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# త్వరలోనే నెల్లూరుకి విమానాశ్రయం

- రైస్‌మిల్స్‌ను ఇతర ప్రాంతాలకు మారుస్తాం
- మిల్లర్ల యజమానులు, అసోసియేషన్ నాయకులు సహకరించాలి
- వ్యాపారస్తుల్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ ఉద్దేశం
- టీడీపీకి వస్తున్న మంచి పేరును చూడలేకే వైసీపీ ధర్నా
- వైసీపీ ధర్నాను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకి విమానాశ్రయం ఎంతో అవసరమని, త్వరలోనే విమానాశ్రయ వర్క్‌ను టేకప్ చేయడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిల్లా ప్రజలకి శుభవార్త చెప్పారు. నెల్లూరు కలెక్టరేట్‌లో ఆయన రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్‌లతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దగదర్తి ఎయిర్ పోర్ట్, రైస్ మిల్లర్లను ఇతర ప్రాంతాలకు మార్చడం వంటి అంశాలను రివ్యూలో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాకి ఎంతో కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు ముఖ్యమైన అంశాలను చర్చించేందుకే ఈ సమావేశం నిర్వహించామన్నారు. రైస్ మిల్స్ ఎక్కువగా కార్పొరేషన్ ఏరియాలో ఉన్నాయన్నారు. అయితే ఇప్పుడు ఎన్జీటీ చాలా కఠినంగా ఉందని తెలిపారు. రైస్‌మిల్స్ ఉన్న ఏరియాల్లో నాలుగు రెట్లు ఎక్కువగా పొల్యూషన్ ఉందన్నారు. ఈ క్రమంలో ఎన్జీటీ నిబంధనల మేరకు.. ఆ రైస్ మిల్లును ఆ ప్రాంతాల నుంచి మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ సమస్యపై మూడు అసోసియేషన్లతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అధికారులతో చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు వారికి ఎటువంటి నష్టం జరగకుండా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు, కలెక్టర్‌తో చర్చించి ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కిసాన్ ఎస్‌ఈ జెడ్, కృష్ణపట్నం పోర్ట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. మీరు వ్యాపారాలు చేసుకుంటేనే రాష్ట్రానికి జీఎస్టీ కూడా బాగా వస్తుందన్నారు. వ్యాపారాస్తుల్ని ప్రోత్సహించడమే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకనే రైస్ మిల్లర్ల యజమానులు, అసోసియేషన్ నాయకులు అందరూ ఒక నిర్ణయానికి వచ్చి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఇన్‌ఫ్రా స్టక్చర్ ముఖ్యమన్నారు. ఇన్‌ఫ్రా స్టక్చర్ అంటే రోడ్డు మార్గం, రైలు మార్గం, విమాన మార్గం, ఓడరేవు ఈ నాలుగు చాలా ఇంపార్ట్ టెంట్ అన్నారు. నెల్లూరుకి విమాన మార్గం కావాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఎందుకంటే కృష్ణపట్నం పోర్ట్, ఇంకా మరి కొన్ని పోర్టులు కూడా వచ్చేశాయన్నారు. వాటిలో కార్గో అనేది చాలా ముఖ్యమైందన్నారు. 2014-2019 టీడీపీ ప్రభుత్వంలోనే దీనిని మంజూరు చేయడం జరిగిందని.. అయితే గత వైసీపీ ప్రభుత్వం దీనిని నెల్లూరులో కాదు.. ఇంకో దగ్గర అని కొన్ని కారణాల వల్ల ఆపేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబునాయుడు నెల్లూరుకి వచ్చినప్పుడు మళ్లీ దగదర్తిలోనే విమానాశ్రయం పెడుతామని చెప్పారన్నారు. ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ విషయంపై కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని, ఆయన కూడా మీరు స్థలంని సిద్ధం చేయండి. నేను వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. వచ్చే వారంలో దీని కోసం ఓ బృందాన్ని పంపిస్తారన్నారు. వీలైనంత త్వరలోనే నెల్లూరుకి విమానాశ్రయ వర్క్ లను టేకప్ చేయడం జరుగుతుందని ఆయన జిల్లా ప్రజలకి శుభవార్త చెప్పారు.

### ఇసుక అక్రమాలపై స్పందించిన మంత్రి

ఇసుక అక్రమాలు జరుగుతాయన్న ప్రశ్నకు మంత్రి నారాయణ స్పందించారు. గత ప్రభుత్వంలో ధరలు అధికంగా ఉన్నప్పుడు ఏమీ చేయలేదని, టీడీపీ ప్రభుత్వంలో ధరలు బాగా తగ్గిపోయాయని, అయితే వైసీపీ వాళ్లు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీకి మంచి పేరు వస్తుందని, దీనిని చూడలేకనే వైసీపీ రాజకీయ ఎత్తుగడల కోసమే ధర్నా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు నగరం చుట్టూ ఉన్న రైస్ మిల్లులను ఇతర ప్రాంతాలకు తరలించాలని భావిస్తున్నామని చెప్పారు. ఒకప్పుడు నగర శివార్లలో ఉన్న ఈ మిల్లులు నేడు నగరం విస్తరించడంతో నడిబొడ్డులోకి వచ్చాయన్నారు. కృష్ణపట్నం పోర్టు.. లేదా కిసాన్ ఎస్‌ఈజెడ్‌లోకి మార్చాలని భావిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు రైస్‌మిల్ అసోసియేషన్లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జిల్లాకు ఎంతో అవసరమైన దగదర్తి విమానాశ్రయ పనులు కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కృష్ణపట్నం, రామయ్యపట్నం పోర్టులు.. జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్‌లు ఉన్నాయని, వీటికి అనుబంధంగా పరిశ్రమలు రానున్నాయని మంత్రి ఆనం తెలిపారు. వీటికి విమానాశ్రయం ఎంతో అవసరం ఉందన్నారు. విమానాశ్రయానికి 1379 ఎకరాలు అవసరమని గుర్తించామని చెప్పారు. కొంత భూమికి పరిహారం ఇచ్చామని, అయితే ఇంకా భూమిని సేకరించాల్సి ఉందన్నారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి రామమోహన్ నాయుడుతో చర్చిస్తామని తెలిపారు. త్వరలోనే ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి ప్రతినిధులు వచ్చి పరిశీలన చేస్తారని మంత్రి ఆనం రామనారాయణ తెలియజేశారు.